# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - II
# డిసెంబర్ - 2012 - మోడల్ పేపర్

సమయం : 2½ గం॥

విద్యార్థి పేరు : .......................
విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : ........................
తరగతి : 7వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | సబ్జెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | |

(**విద్యాప్రమాణాలు :** I. భావనల అవగాహన II. ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం III. సమాచార నైపుణ్యాలు IV. సమకాలీన సాంఘిక అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం. V. మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన. VI. ప్రశంస మరియు సున్నితత్వం)

**సూచన :** అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయండి.

---

I.
1. ఐరోపా ఖండపు శీతోష్ణస్థితి మీద అట్లాంటిక్ మహాసముద్రం ఎటువంటి ప్రభావం చూపుతున్నది?
2. నైజీరియా ప్రజలకు భూమధ్యరేఖా ప్రాంతపు అడవులు ఎలా ఉపయోగపడుతున్నాయి?
3. పోచంపల్లి ఇక్కత్ చీరకు పేటెంట్ హక్కు లభించడం వల్ల పోచంపల్లి చేనేత పని వారికి ఎలా మేలు జరుగుతుంది?
4. చోళుల దేవాలయాలతో అనుబంధమైన కార్యక్రమాలను వివరించండి?
5. కింది ఖాళీలను పూరించండి.

   ఎ) చహమనులు తరువాత కాలంలో ............................ గా పిలువబడ్డారు.

   బి) ...................................... భాషను కాకతీయులు ఆస్థాన భాషగా గుర్తించారు.

   సి) ....................................... నది ఒడ్డున విజయనగరం నిర్మించబడింది.

   డి) నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగడలను కలిపి .......................... గా పిలుస్తారు.

II. కింది ఇవ్వబడిన అంశాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నకు సమాధానం రాయండి.

నూతన యంత్రాల రాకతో పరిశ్రమలలో భారీ మార్పులు వచ్చాయి. నైపుణ్యంలేని శ్రామికులు కూడా యంత్రాలతో పనిచేసే వారు. ఈ విధంగా నైపుణ్యం గల శ్రామికుల అవసరం లేకుండా పోయింది. చాలా మంది స్త్రీలు, పిల్లలు వాళ్ళ ప్రాంతాలలోని ఫ్యాక్టరీలలో అతి తక్కువ వేతనాలకు పనిచేసేవారు.

యంత్రాల తయారీ వ్యయం అధికంగా ఉండడం వల్ల సాధారణ హస్తకళా కార్మికులకు ఈ ఖర్చును భరించే శక్తి ఉండేది కాదు. ధనిక వర్తకులు మాత్రమే యంత్ర ఆధారిత ఫ్యాక్టరీలను నిర్మించేవారు.

ఇవి నాటి కార్మికులు తమ దురవస్థను గురించి చెప్పిన మాటలు. “ప్రతిరోజు మేము ఫ్యాక్టరీకి పనికొరకు ఉదయం 6 గంటలకు వచ్చి సాయంత్రం 8 గం॥ 30 ని॥ వరకు పనిచేసే వాళ్ళం. మధ్యాహ్న భోజన విరామం ఒక గంట మాత్రమే. సాయంత్రానికి చాలా అలసట చెంది పనిచేయలేని స్థితిలో ఉంటే ఫ్యాక్టరీ యజమానులు వచ్చి ఇంకా పనిచేయమని ఒత్తిడి చేసేవారు”.

“ఈ రోజులలో కొత్త కొత్త యంత్రాలు వస్తున్నాయి. అనేక మంది చేసే పనిని ఈ యంత్రాలు చేయడం వల్ల శ్రామికుల అవసరం తగ్గింది. ప్రతిసారి ఒక కొత్త యంత్రం రావడంతో మాలో కొంత మంది ఉపాధిని కోల్పోయి వీధిన పడేవారు”.

6. “ప్యాక్టరీలలోని పని పరిస్థితులను మెరుగుపరచాలి” - వ్యాఖ్యానించండి.

III. 7. 14వ పాఠానికి సంబంధించి మీరు నిర్వహించిన క్రింది ప్రాజెక్టు పని ఆధారంగా మీకు తగిన గ్రేడు ఇవ్వబడుతుంది.

**ప్రాజెక్టు:** మీ గ్రామం / పట్టణం పుట్టుక యొక్క కథనాలు సేకరించండి. ప్రదర్శించండి.

8. క్రింది పట్టికను పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులివ్వండి.

## కాగితం తయారీ ప్రక్రియ

| క్ర.సం | దశ | జరిగే పని |
|---|---|---|
| 1 | ముక్కలు చేయడం | పెద్ద పెద్ద కలప ముక్కలను యంత్రాల సాయంతో చిన్న ముక్కలుగా చేస్తారు. |
| 2 | కలపగుజ్జు తయారీ | ఫైబర్‌లైన్ విభాగంలో ముక్కలు పలుచని గుజ్జుగా మారతాయి.<br>దీనికి రసాయనాలు కలిపి తెల్లగా కనిపించేలా చేస్తారు. |
| 3 | గుజ్జును పరచడం | ఇది కాగితం తయారీలో అత్యంత కీలకమైన దశ సిలిండర్లపై సన్నని తెరల మీద ద్రవరూప గుజ్జును పరుస్తారు. |
| 4 | ఒత్తిపెట్టడం, ఆరబెట్టడం, చుట్టడం | గుజ్జును రోలర్స్ చేత ఒత్తిడికి గురిచేసి నునుపుగా చేస్తారు.<br>పూర్తిగా ఆరిన తర్వాత గుజ్జు సిలిండర్లకు చుట్టుకుంటుంది. |
| 5 | కటింగ్ | కావలసిన పరిమాణంలో కాగితాన్ని కత్తిరించి, ప్యాక్‌చేసి గోదాములకు పంపిస్తారు. |

ఎ) పైన సూచించబడిన 5 దశల ప్రక్రియ ద్వారా దేనిని తయారు చేస్తారు?

బి) పై దశలన్నింటిలోనూ అత్యంత కీలకమైనది ఏది?

సి) గుజ్జును నునుపుగా చేయడానికి ఏమి చేస్తారు?

డి) పలుచని గుజ్జుకు రసాయనాలను ఎందుకు కలుపుతారు?

IV.9. పరిశ్రమల వల్ల జరుగుతున్న కాలుష్యాన్ని నివారించడానికి గల మార్గాలను తెలపండి.

10. కాకతీయుల కాలంలో స్త్రీలకు పరిపాలన ఎందుకు కష్టతరంగా ఉండేది? ఇది నేటికి ఎలా భిన్న మైంది? ఎట్లు?

11. గ్రామాలను, వ్యవసాయ భూములను, చెట్లను వరదలు ఏవిధంగా ప్రభావితం చేస్తాయి?

V.12. క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులను ఇవ్వండి.




**ఆఫ్రికా భౌతిక పటము**

ఎ) ఆఫ్రికా ఖండము యొక్క ఏమూలన అట్లాసు పర్వతాలు గలవు?

బి) సహారా ఎడారి గుండా ప్రవహిస్తున్న నదులెన్ని?

సి) ఆఫ్రికా ఖండపు దక్షిణ భాగాన గల ఎడారి ఏది?

డి) 1000 మీటర్లకు మించి ఎత్తున్న భూస్వరూపాలను ఏమని పిలుస్తారు?

13. క్రింద ఇచ్చిన దేశాలను ఐరోపా రాజకీయ పటంలో గుర్తించండి.

ఎ). ఫ్రాన్సు    బి). ఇటలీ    సి). రష్యా    డి). నార్వే



14. బాలలను ఫ్యాక్టరీలలో ఎందుకు నియమించకూడదు?